జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 12 | జనవరి | 2026 ◆ పేజీలు : 5

"సంక్రాంతి పండుగకు పది రోజుల ముందు ఉంచే పతంగులు జోరు జోరుగా ఎగరేస్తుంటారు. పదం కూడా పండగ రానే వచ్చింది... కైట్స్ సందడి మొదలైంది.. చిన్నా, పెద్దా పతంగులు ఎగురవేస్తూ చేసే హంగామా అంతా ఇంతా కాదు. పతంగి పైపైకి ఎగురుతుంటే... యువత తెగ ఎంజాయ్ చేస్తుంది. గాలిపటాలా గాల్లో తేలిపోతారు. ఇక పక్కవాడు కైట్ను కట్ చేస్తే వచ్చే ఆ కిక్కే వేరంటూ కాలర్ ఎగరేస్తారు. కానీ ఆ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ప్రాణాలను హరిస్తుందన్న విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. రసాయనాలు పూసిన చైనా మాంజాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా ముప్పు వాటిల్లుతుంది. సాదా మాంజానే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.పతంగులు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి."

● ఇల్లందు, ప్రజాజ్యోతి







## చైనా మాంజ...
# "మహా" డేంజర్!!

2 లో..

● పొంచి ఉన్న చైనా మాంజా ముప్పు ● మార్కెట్ లో గుట్టుగా అమ్మకాలు ● ప్రభుత్వం నిషేధించిన ఆగలి జోరు ● ఏటేటా సంక్రాంతికి మాయమవుతున్న పక్షులు ● మాంజాతో పక్షులు, మనుషులకు ప్రమాదమే ● సాదా మాంజానే వాడాలంటున్న నిపుణులు ● చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి ● గాలిపటం ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు మస్ట్ ● చైనా మాంజాను ఉపయోగిస్తే చర్యలు తప్పవంటున్న పోలీసులు




# టెట్ పరీక్షలు ప్రశాంతం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్–Iలో మొత్తం 100మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా సెషన్–IIలో కూడా మొత్తం 100మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ అన్నారు

## రేషన్ షాపులో...
# అధికారుల తనిఖీ

- 31.62 క్వింటాళ్ల సన్నబియ్యం ఎక్కువ
- 25.59 క్వింటాళ్ల దొడ్డు బియ్యం తక్కువగా ఉన్నట్టు నిర్ధారణ
- కేసు నమోదు చేసిన అధికారులు

**ఇల్లందు, జనవరి 11, ప్రజాజ్యోతి:** రాష్ట్రప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టడంపై అధికారులు నిఘా కట్టుదిట్టం చేశారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి మండలంలోని రాగబోయిన గూడెం లోని ఓ రేషన్ షాపులో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్ఐ జీవి కృష్ణ, సివిల్ సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు లు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో రేషన్ షాపులో 31.62 క్వింటాళ్ల సన్నబియ్యం ఎక్కువగా, 25.59 క్వింటాళ్ల దొడ్డు బియ్యం తక్కువగా ఉన్నట్టు నిర్ధారించారు. అధికారులు రేషన్ షాప్ ను తనిఖీ చేస్తున్న క్రమంలో రేషన్ బియ్యాన్ని ఇతర బ్యాగులలో నింపి ఆటోలో తరలించేందుకు రేషన్ షాపు వద్దకు వచ్చిన సదరు ఆటోను ఇల్లందు పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. దింతో ఆ రేషన్ డీలర్ పై కేసు నమోదు చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్ఐ జీవి కృష్ణ, సివిల్ సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు లు తెలిపారు.




- బంజారా సర్పంచులకు తలనొప్పిగా మారిన జేఏసీ సన్మానాల పోటీ

# అమ్మో సన్మానం..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 11, ప్రజాజ్యోతి:** జిల్లాలో ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన బంజారా సర్పంచులకు నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమాలు ఇప్పుడు గౌరవానికి బదులు భారం, భయంగా మారుతున్నాయి. ఒక వర్గం జేఏసీ గత వారం సన్మాన కార్యక్రమం నిర్వహించగా, తాజాగా మరో వర్గం జేఏసీ నేడు అదే సర్పంచుల కోసం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో సన్మానం పేరుతో జరుగుతున్న ఈ పోటీ, రెండు జేఏసీ వర్గాల మధ్య ఓ రకమైన యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. దీంతో ఈ పరిణామాల మధ్య గెలిచిన గిరిజన సర్పంచులు మాత్రం అయోమయంలో పడుతున్నారు. "వామ్మో-- మళ్లీ సన్మానమా?" అంటూ చాలా మంది సర్పంచులు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఒకే విజయానికి పదే పదే సన్మానాలు, అక్కరకురాని వేదికలు, అనవసర హాజరులు—ఇవన్నీ సర్పంచులపై ఒత్తిడిగా మారుతున్నాయి. సన్మానాల పేరుతో తమ గ్రామాల పనులన్నీ వదిలేసి, దూర ప్రాంతాల నుంచి ప్రయాణించాల్సి రావడం, సరైన ఆతిథ్యం లేకపోవడం, రవాణా ఖర్చులు భరించాల్సి రావడం, కుటుంబ సమేతంగా

మిగతా 2 లో...

**సంక్రాంతి పండుగకు పది రోజుల ముందు ఉంచే పతంగులు జోరు జోరుగా ఎగరేస్తుంటారు. పదం కూడా పండగ రానే వచ్చింది... కైట్స్ సందడి మొదలైంది.. చిన్నా, పెద్దా పతంగులు ఎగురవేస్తూ చేసే హంగామా అంతా ఇంతా కాదు. పతంగి పైపైకి ఎగురుతుంటే... యువత తెగ ఎంజాయ్ చేస్తుంది. గాలిపటాలా గాల్లో తేలిపోతారు. ఇక పక్కవాడు కైట్ను కట్ చేస్తే వచ్చే ఆ కిక్కే వేరంటూ కాలర్ ఎగరేస్తారు. కానీ ఆ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ప్రాణాలను హరిస్తుందన్న విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. రసాయనాలు పూసిన చైనా మాంజాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా ముప్పు వాటిల్లుతుంది. సాదా మాంజానే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.పతంగులు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి



# చైనా మాంజ... "మహా" డేంజర్!!

**● పొంచి ఉన్న చైనా మాంజా ముప్పు ● మార్కెట్ లో గుట్టుగా అమ్మకాలు ● ప్రభుత్వం నిషేధించిన ఆగలి జోరు ● ఏటేటా సంక్రాంతికి మాయమవుతున్న పక్షులు ● మాంజాతో పక్షులు, మనుషులకు ప్రమాదమే ● సాదా మాంజానే వాడాలంటున్న నిపుణులు ● చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి ● గాలిపటం ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు మస్ట్ ● చైనా మాంజాను ఉపయోగిస్తే చర్యలు తప్పవంటున్న పోలీసులు**

బిల్డింగ్, డాబాలపై ఉండి గాలిపటాలు ఎగురవేయడం శ్రేయస్కరం కాదని, స్థానికంగా ఉండే ప్లే గ్రౌండ్ లోనే ఎగురవేయాలని సూచిస్తున్నారు. సంక్రాంతి పండుగకు పతంగులు ఎగరవేసే చిన్నారులు, యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సైతం సూచనలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు పది రోజుల ముందు నుంచే పతంగుల జోరు జోరుగా ఎగరేస్తుంటారు. గతంలో ఈ పతంగులను ఎగురవేసేందుకు కాటన్ మాంజాను వాడేవారు. పతంగుల పోటీ... మార్కెట్లో కూడా పోటీ పెరగడంతో ప్రస్తుతం మార్కెట్లో ప్రమాదకరమైన చైనా రాజ్యమేలుతుంది. రసాయనాలు పూసిన ఈ మాంజాతో మనుషులతో పాటు పక్షులకు కూడా ప్రాణాపాయం కలుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పతంగుల దుకాణాలు సందడిగా మారాయి. దుకాణాల్లో గాలిపటాలు, మాంజాలతో పాటు దారాలు, క్యాండిల్స్, పారాషూట్, ఫ్యాన్సీ ఐటెంలు, చరఖా, త్రెడ్ చరఖా, చిన్నపిల్లల ఫ్యాన్సీ ఐటెంలు విక్రయానికి సిద్ధం చేశారు. పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం పండుగ సెలవులు ప్రకటించడంతో పిల్లల్లో ఎక్కడలేని ఆనందం కనిపిస్తుంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా పతంగులు ఎగురవేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

### ›› చైనాకు పతంగుల పండుగ

సంక్రాంతి సందర్భంగా చైనాలో తయారవుతున్న గాలిపటాలు పతంగ్ లు వాటిని ఎగరేసేందుకు అవసరమైన చైనా దారం మాంజా వెల్లువలా దిగుమతి అవుతూ ఉంటాయి. ఈ దారం తగిలి గాయపడిన బాల బాలికలకు నెలల తరబడి ఆ పుండ్లు మారడం లేదని ఓ సర్వేలో తేలింది. చైనా మాంజ దారంతో గాలిపటాలు బాగా ఎగురవేయవచ్చన్న ఉద్దేశంతో జనం ఎగబడి కొంటున్నారు. ఈ ప్లాస్టిక్ చైనా దారంలో గాదు ముక్కలను ఇతర రసాయన విషాలను కలుపుతుంటారు. అందువల్ల ఈ దారం కత్తిలాగా మారుతుంది. చైనా మాంజాను ప్లాస్టిక్ దారానికి గాజుపొడి అది తయారు చేయడంతో గాలిపటం ఎగురవేసే వారికి, పక్కనున్న వారి చేతులకు గాయాలవడంతో పాటు చెట్లకు, కరెంటు పోల్స్ కు చిక్కుకోవడంతో మాంజాకు తగిలే పక్షులు, జంతువులు కూడా మృత్యువాత పడుతున్నాయి. అంతేకాదు రోడ్లపై బైకులపై వెళ్లేవారికి గాల్లో వేలాడుతూ వచ్చిన ఈ మాంజాతో గొంతుకలు కట్ అయిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. ఈ క్రమంలో మనుషుల ప్రాణాలకు కూడా ముప్పుగా ఈ చైనా మాంజా ఉంది.

### ›› చైనా మాంజా నిషేధం!

తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా వాడకాన్ని అమ్మకాన్ని నిల్వ ఉంచడాన్ని నిషేధించింది. ఈ దారం వల్ల పక్షులు బలి కావడం బాలబాలికలు గాయపడటం నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఈ మాంజాను నిషేదించాయని తెలుస్తుంది. 2017 జూలైలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ – ఎన్జీటీ దేశవ్యాప్తంగా చైనా మాంజాను నిషేధించింది. కానీ ప్రతి ఏడాది మకర సంక్రాంతికి ముందు చైనా మాంజాతో పాటు గాలిపటాలు కూడా చైనా నుండి వస్తూనే ఉన్నాయి. వ్యవస్థలు పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ›› సాదా మాంజానే వాడాలి

పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాను కాకుండా సాదా మాంజానే వాడాలని నిపుణులు ర్కొంటున్నారు. సాదా మాంజాతో పక్షులు, ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉండవంటున్నారు. మాంజాల దారంతో పోలిస్తే చైనా మాన్యాలు ఒక చర్మ దాదాపు రూ. 300 నుండి మొదలుకొని రూ. 500 వరకు విక్రయిస్తున్నారు. సాదా మాంజాలు మాంజాలు అందరికీ అందుబాటు ధరలోనే ఉన్నాయి.

### ›› పతంగుల సందడి

సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పతంగుల సందడి మొదలైందనే చెప్పొచ్చు. పాఠశాలలకు సెలవులు రావడం ఓవైపు.... మరోవైపు సంక్రాంతి పండుగ కావడంతో పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తుంటారు. పిల్లల ఇష్టాలకు అనుగుణంగా మార్కెట్లో వివిధ రకాల పతంగులను దుకాణదారులు అందుబాటులో ఉంచారు. డాబాలు, వీధులు, స్టేడియాలు, వివిధ ప్రాంతాల్లో పతంగులను సంతోషంగా ఎగురవేస్తున్నారు. పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే మంచిదని పలువురు సూచిస్తున్నారు. బంగ్లాపై ఎగరవేసేటప్పుడు పెద్దల సమక్షంలో విగ్రహం వేయాలని చెబుతున్నారు. డాబాలపై కాకుండా కాళ్ల ప్రదేశాల్లో ఎగుర వేయడం మంచిదంటున్నారు.

### ›› పతంగులు ఎగుర వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

పతంగులు ఎగురవేసే చిన్నారులు డాబాల పైన ఎగురవేయవద్దు. – చుట్టూ గొడవలు లేని ఇండ్లపై ఎగరవేయడం మంచిది కాదు. తప్పనిసరి అయితే పెద్ద సమక్షంలో చుట్టూ గోడలు ఉన్న డాబాలపైనే ఎగురవేయాలి. – కొందరు ఏకంగా రద్దీ ప్రాంతాల్లో గాలిపటాలను ఎగురవేస్తూ ఉంటారు. అలా చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. – అతి ఎత్తయిన ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయడం మానుకోవాలి. – పతంగులు తెగిపోయినప్పుడు చిన్నారులు వాటికోసం పరుగులు తీసే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. – పతంగులను ఉపయోగించే దారం, మాంజాను సీసం వివిధ రసాయనాల రంగులతో తయారు చేయడంతో కోసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. – దారం తెగి విద్యుత్ తీగలు, చెట్టు కొమ్మలకు గాని చుట్టుకున్నప్పుడు వాటిని తీసే సాహసం చేయవద్దు. –దగ్గర లోని ఖాళీ ప్రదేశాలు మైదానాలను ఎంచుకొని ఎగురవేస్తే పండుగ మరింత ఆనందంగా ఉంటుంది. – పతంగులను ఎగురవేసేటప్పుడు చిన్నారులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. – అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజాలను ఉపయోగించి పతంగులను ఎగుర వేయరాదు.

### చైనా మాంజాను ఉపయోగిస్తే చర్యలు: ఎన్. చంద్రభాను, డీఎస్పీ, ఇల్లందు

సంక్రాంతి పండుగకు గాలిపటాలను ఎగుర వేసే వారికి ఆయా దుకాణాల నిర్వహకులు చైనా మాంజ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం చైనా మంజూరు నిషేధించిందని ప్రతి ఒకరు సహకరించాలి. గాలిపటాలతో పాటు పక్షులను ఎగురనిద్దామని, చైనా మాంజాతో అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలి. గాలిపటాలు ఎదరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయి. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ చైనా మాంజాను నిల్వ చేసిన, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ చైనా మాంజాను ఎవరైనా తయారు చేసిన, లేదా అమ్మిన, రవాణా చేసిన సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు గాని డయల్ 100 కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

# అమ్మో సన్మానం..!

(మొదటి పేజీ తరువాయి...)

రావాలని ఒత్తిడి చేయడం——ఈ అన్ని కారణాలు కలిసి సర్పంచులకు ఈ కార్యక్రమాలు శాపంగా మారుతున్నాయని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే అసలు

### ›› ఈ సన్మానాలు నిజంగా గిరిజన ప్రజల కోసమే జరుగుతున్నాయా?

లేదా కొందరు నాయకుల స్వప్రచారం, స్వలాభ రాజకీయాల కోసమేనా? అనే ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నాయి. అసలు సర్పంచులకు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టే అవకాశం ఇవ్వకుండా, వారిని వేదికలపై నిలబెట్టి ఫోటోలు దిగడం, ప్రసంగాలు చేయించడం, రాజకీయ హాజరు చూపించడం——ఇదేనా గిరిజన అభివృద్ధి? ఒకే సామాజిక వర్గంలో అనేక జేఏసీలు, అనేక వేదికలు, అనవసర పోటీ తత్వం పెంచడం వల్ల చివరకు లాభపడేది ఎవరు అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఈ సన్మానాల వల్ల గిరిజన గ్రామాలకు కొత్త రోడ్లు వచ్చాయా? తాగునీరు, ఉపాధి, విద్య, ఆరోగ్యంపై ఏమైనా నిర్ణయాలు తీసుకున్నారా? లేదా కేవలం ఫ్లెక్సీలు, మైకులు, నాయకుల పేర్లకే ఈ కార్యక్రమాలా? అదే ప్రశ్నలు సామాజిక వర్గ ప్రజలను తొలచివేస్తున్నాయి. ఇప్పటికే ఆ బంజారావర్గంలో ఈ అంశంపై అసంతృప్తి బయటపడుతోంది. "సన్మానం పేరుతో మమ్మల్ని వాడుకుంటున్నారు" అన్న భావన బలంగా వినిపిస్తోంది. ప్రజల కోసం గెలిచిన సర్పంచులు, కొందరు నాయకుల ఇగో పోరాటాలకు బలవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఇకనైనా జేఏసీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందనీ పలువురు పేర్కొంటున్నారు.

### ›› సన్మానం కంటే సమస్య ముఖ్యం,

వేదికల కంటే గ్రామం ముఖ్యం అన్న రీతిలో ఆ నాయకులు ఆలోచించాలని హితబోధ చేస్తున్నారు. ఆ నాయకుల వ్యక్తిగత ప్రచారం కంటే ప్రజల అవసరం ముఖ్యమని ఆ సామాజిక వర్గ నాయకులు గ్రహించాలని లేకపోతే రేపు ఆ ప్రజలే ప్రశ్నిస్తారు——

"మాకు సన్మానాలు కావు... మా సమస్యలకు సమాధానాలు కావాలి" అని..

# వాసవి క్లబ్ వనితా క్రౌన్ ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు





**ఇల్లందు, జనవరి 11, ప్రజాజ్యోతి:** సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని స్థానిక ఆమ్ బజార్ లోని ఉమా గణపతి శివాలయం ప్రక్కన గల గ్రంధాలయం వద్ద వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి రాచర్ల వాణి, కోశాధికారి సముద్రాల ఉషారాణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల ముగ్గులతో సంక్రాతి పండుగ గొప్పతనం ఉట్టిపడేలా ముగ్గులు వేసి ముగ్గులు వేశారు. ఈ వేడుకలకు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ ప్రొ. గోల్డెన్ స్టార్ కే.సీ.జీఫ్ చారుగుండ్ల శ్రీనివాసరావు రావు, అదేవిదంగా ముగ్గుల న్యాయ నిర్ణేతలుగా ఇల్లందులోని ప్రముఖ వైద్యులు అయితా సిందూరి, అయితా మాధురి, ప్రియాంక లు పాల్గొన్నారు. ముగ్గుల ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సలేషన్ బహుమతులు, పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పార్టిసిపేటెడ్ బహుమతులను కూడా ఇవ్వడం జరిగింది మొదటి బహుమతి నాళ్ల నందిని, ద్వితీయ బహుమతి వర్షిణి బేబీ, తృతీయ బహుమతి వి. రమాదేవి లు గెలుపొందారు. అనంతరం వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్షుడు కటకం సత్యేందర్, ప్రధాన కార్యదర్శి తీర్ధాల నాగరాజు, కోశాధికారి బోనగిరి రమేష్ ల ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారాలు, బిస్కెట్ పాకెట్స్ పంపిణి చేశారు. చిన్నారులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కేరింతల నడుమ పతంగులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ ఆఫీసర్ లు అర్వపల్లి రాధకృష్ణ, వ్యామసాని జనార్దన్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ చంద్రుపట్ల రోషయ్య, యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, జోన్ చైర్మన్ బోనగిరి రవికిరణ్, భద్రాచలం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వనమా కిరణ్, కార్యదర్శి సంతోష్, నాగమళ్ళ జయశంకర్, ఓబిలిశెట్టి వెంకటేశ్వర్లు, యాముసాని నవీన్ వాసవి క్లబ్ సభ్యులు కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు,గౌరిశెట్టి కృష్ణ, జంగాల హరీష్, సముద్రాల నరేష్, అర్వపల్లి రాజేష్, గౌరీశెట్టి విజ్ఞాన్, గందే సురేష్, కొత్తకుండ్ల కుమార్, పుల్లకండ సుబ్బారావు, అర్వపల్లి విజయలక్ష్మి, యెలుగురి జయశ్రీ, కండె సావిత్రి, యెలగందుల కమల, బోనగిరి కల్పన, యాముసాని పావని, ప్రాబోలు స్వాతి, యెలుగురి హేమ, జంగాల రాజి, గౌరీశెట్టి లావణ్య, పొద్దుటూరి సుమ, అర్వపల్లి కుమారి, నాగమళ్ళ సాహితి, గుండా లలిత తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యసనాలకు దూరంగా క్రీడలకు దగ్గరగా ఉండాలి: భద్రాచలం సీఐ నాగరాజు

♦ **ఘనంగా ప్రారంభమైన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ పోటీలు**



**భద్రాచలం, జనవరి 11,ప్రజాజ్యోతి :** యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన అవుట్ డోర్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత సామాజిక బాధ్యతతో మెలగాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, అమ్మకాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువత పునరావాసం కోసం రక్షణ ఫౌండేషన్ ద్వారా కౌన్సిలింగ్ సదుపాయం అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనంగా యువత క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్, సహనం వంటి విలువలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. క్రీడా కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, చింతిరియాల రవికుమార్, డాక్టర్ మల్లేష్, తాళ్ల రమేష్, తాళ్ల నాగరాజు, బాలకృష్ణ, శ్రీరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఐ నాగరాజు స్వయంగా యువతతో కలిసి బ్యాడ్మింటన్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పోటీలకు పట్టణ యువత పెద్ద సంఖ్యలో హాజరై క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం ఘన ప్రమాణ స్వీకారం

♦ **సేవా సంకల్పంతో ముందడుగు:ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్**



**భద్రాచలం, జనవరి 11,ప్రజాజ్యోతి :** సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. పట్టణంలోని కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతో పాటు కొత్త సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అమృతపల్లి కోటేశ్వరరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్, ట్రెజరర్ గా గుంటముక్కల భరత్ కుమార్ ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములుగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల, జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అడుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ.20,000 ఆర్థిక సహాయాన్ని లయన్ పెద్దల సమక్షంలో అందజేశారు. అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో, క్లబ్ సభ్యులు జిందా సిపారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స కోసం తల్లిదండ్రులకు రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్ గా నిలిపేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# రామాలయంలో నేత్రపర్వంగా కూడారై ఉత్సవం





**భద్రాచలం, జనవరి 11,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కూడారై ఉత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆండాళ్లమ్మ వారిని, శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చారు. అనంతరం ఆండాళ్లమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, 108 గంగాళాల్లో ప్రత్యేక పాయసాన్నాన్ని నివేదించారు. తదుపరి కూడారై ఉత్సవ విశిష్టతను ఆలయ వైదిక సిబ్బంది భక్తులకు వివరించడంతో పాటు పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఆదివారం విలాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సేవలు చేపట్టారు. స్వామివారికి అంతరాలయంలో ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించడంతో పాటు నిత్యకల్యాణం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొని ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# గాదే తులసీదాసుకు జీవన సాఫల్య విశిష్ట సేవారత్న పురస్కారం



**భద్రాచలం, జనవరి 11,ప్రజాజ్యోతి :** భద్రాచలంకు చెందిన ప్రముఖ కవి గాదే తులసీదాసుకు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద సంక్రాంతి నృత్య సంబరాలు–జాతీయ కవి సమ్మేళనంలో జీవన సాఫల్య విశిష్ట సేవారత్న పురస్కారాన్ని ఘనంగా అందజేశారు. సాహిత్య రంగంలో విశేష సేవలందిస్తూ ఐదు పుస్తకాలను రచించి, అనేక మంది కవులను ప్రోత్సహిస్తూ సాహిత్య వికాసానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాళ్లూరి పంచాక్షరి చేతుల మీదుగా గాదే తులసీదాసుకు అవార్డు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాదే తులసీదాసు సాహిత్య ప్రయాణం అనేక యువ కవులకు ఆదర్శంగా నిలుస్తోందని, ఆయన రచనలు సమాజాన్ని చైతన్యవంతం చేసే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాహిత్య సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లబోతు రావు, తిప్పన సిద్ధులు, శంకర రెడ్డి తదితరులు పాల్గొని కవిని ఘనంగా సన్మానించారు. పెద్ద సంఖ్యలో సాహితీ ప్రేమికులు, కవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పండుగ వేళ అప్రమత్తత తప్పనిసరి



**ఇల్లందు టౌన్, జనవరి 11, ప్రజాజ్యోతి:** సంక్రాంతి పండుగ వేళ దొంగతనాల పట్ల అప్రమత్తత తప్పనిసరిగా ఉండాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ అన్నారు. ఆదివారం ఇల్లందు సిఐ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు చేస్తున్న నేపథ్యంలో ఇండ్లలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పండుగ సెలవుల సమయంలో ఇండ్లు ఖాళీగా ఉండడాన్ని ఆసరాగా చేసుకోని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.. ముఖ్యంగా విలువైన నగలు, నగదు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని కోరారు. అదేవిదంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా కట్టుదిట్టం చేసినట్లు, పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు, ఖాళీ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజలు సహకరిస్తే దొంగతనాలను పూర్తిగా నివారించవచ్చని కోరారు.

## గౌడ బజారులో ముందస్తు సంక్రాంతి సందడి.. కౌండిన్య గౌడ్ యూత్ ఆధ్వర్యంలో ఘన సంబరాలు



**దమ్మపేట, జనవరి 11 (ప్రజాజ్యోతి):** దమ్మపేట కౌండిన్య గౌడ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గౌడ బజారు ప్రాంతాన్ని రంగురంగుల రంగవల్లులతో ఇంద్రధనుస్సులా అలంకరించి పండుగ కళను మరింత పెంచారు. మహిళలు బోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.
ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతి రూ.5,000, రెండవ బహుమతి రూ.3,000, మూడవ బహుమతి రూ.2,000 అందజేయడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు అందించారు.కౌండిన్య గౌడ్ యూత్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ఈ సంక్రాంతి వేడుకలు విజయవంతంగా సాగినందుకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన దారా రాణి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ చంద్రశేఖర్, పానుగంటి మణికంఠ, గొల్లపల్లి వెంకటేష్, యార్లగడ్డ రాజా, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, పానుగంటి గణేష్, మిడత శ్రీను, మిడత వేణు, యార్లగడ్డ ప్రకాష్, మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, మట్టా మధు, సింహాద్రి సాయి, యార్లగడ్డ రాము, యార్లగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ ఆశ్రమంలో నాగ సాధువుల సందర్శనం



**దమ్మపేట, జనవరి 11 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ గాయత్రీ ఆశ్రమాన్ని అఖాడాకు చెందిన నాగ సాధువులు మాఘ మేళా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తూ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీ ప్రేమ్ సుస్థిర్ మూర్తి జీ నాగ సాధువులకు ఘనంగా ఆతిథ్యం అందించారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు నాగ సాధువుల దర్శనం కల్పించగా, వారు భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. నాగ సాధువుల రాకతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో అలరారాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోదాదేవి అమ్మవారి కూడార్రై ఉత్సవం వైభవంగా జరిగింది

- 450 గంగాళాలతో పాయసం నివేదన
- సాయంత్రం ఆలయానికి విచ్చేసిన దేవనాథ జీయర్ స్వామి





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 11, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ గోదాదేవి అమ్మవారి కూడార్రై ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి 450 గంగాళాలతో పాయసం నివేదన సమర్పించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఖమ్మం వాస్తవ్యుడు నల్లమోతు రాజారావు ఈ 450 గంగాళాలను సమర్పించగా, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు కలగాలని ఆలయ వర్గాలు ఆకాంక్షించాయి. కూడార్రై ఉత్సవానికి ఉన్న విశేష ప్రాధాన్యం కారణంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో సేవించారు. ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారికి చేసే ఈ పూజలు కుటుంబాలకు శుభఫలితాలను ఇస్తాయనే విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో నెలకొన్న భక్తి వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి ప్రత్యేక అలంకరణ, పూజా విధానాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఆలయ మేనేజరు, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శన, పూజా ఏర్పాట్లు సజావుగా నిర్వహించారు. ఇదే రోజు సాయంత్రం గం.4.00లకు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి దేవనాథ జీయర్ స్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి ధనుర్మాస మహత్యం, గోదాదేవి అమ్మవారి భక్తి తత్వం, నిత్య అనుష్ఠానాల ప్రాముఖ్యత, సత్సంగ ప్రభావం, భక్తి ద్వారా మోక్ష మార్గం వంటి అంశాలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మికంగా మంత్రముగ్ధులను చేశాయి. ఈ ఉత్సవాల ద్వారా అన్నపురెడ్డిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ధనుర్మాసంలో ఆధ్యాత్మిక కేంద్రముగా మరింత ఖ్యాతిని సంపాదించుకుంటున్నదని గ్రామ పెద్దలు తెలిపారు.

# వెలుగుల ప్రజాజ్యోతి

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కొత్తగూడెం డీఎస్పీ





**కొత్తగూడెం, జనవరి 11 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రజాజ్యోతి పత్రిక ప్రజలకు నిజాలను వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యతాయుత పాత్రను పోషిస్తోందని అన్నారు. సమాజంలో అవగాహన పెంచడంలో మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాజ్యోతి మరింత విస్తృతంగా పాఠకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో తీసుకొచ్చే జర్నలిజమే ప్రజాస్వామ్యానికి బలమని ఆయన అన్నారు. పోలీస్ వ్యవస్థ, మీడియా కలిసి సమాజ హితానికి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మాలోత్ అశోక్, కొత్తగూడెం ఆర్సీ ఇన్‌చార్జ్ నరేష్ పాల్గొన్నారు.

## మందలపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**దమ్మపేట,జనవరి. 11,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం,మందలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రకాష్ కాలనీ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గతంలో డ్వాక్రా సంఘాల్లో సభ్యత్వం కలిగిన మహిళలకు చీరలు పంపిణీ చేయగా, ప్రస్తుతం డ్వాక్రాలో లేని 18 సంవత్సరాలు నిండిన మహిళలకు సైతం ఈ కార్యక్రమం కింద చీరలు అందజేశారు. ఈ చీరలను మందలపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్రీనివాస్ రావు స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ కారణం వల్లనైనా చీరలు అందని మహిళలకు త్వరలోనే మళ్లీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా వివోలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



**టేకులపల్లి,జనవరి11,ప్రజాజ్యోతి:** ప్రమాద వ శాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన టేకులపల్లి మండలం బోడు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.స్థానికులకు తెలిపిన వివరాలు బోడు గ్రామానికి చెందిన ఆడెపు శ్రీను ఇంటి వద్ద పశువుల కోసం సుమారు 800 కట్టల 60వేల విలువ గల పశుగ్రాసం నిల్వ చేసుకున్నాడు.గడ్డివాముకు ఆకస్మికంగా మంటలు చెలరేగాయి.ఇల్లందు నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆరిపోయింది. ఫైర్ ఇంజన్ వచ్చే సరే 600పైగా గడ్డి కట్టలు మంటల్లో కాలిపోయింది.తన పశువులు ఆకలితో అలమటిస్తాయని,తిరిగి పశుగ్రాసం కొనడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని,తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# సిపిఐలో 167 కుటుంబాలు చేరిక

- పోరాటాల ఫలితంగానే జానాధారణ పొందుతున్న సిపిఐ
- పేదల కష్టాలు గుర్తించేది ఎర్ర జెండానే
- సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
- ఎన్నికలవేళ డబ్బు సంచులతో వచ్చే పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పాల్వంచను మరింత అభివృద్ధి చేసుకుందాం
- పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐతో కార్పొరేటర్లతోనే సాధ్యం
- సిపిఐ జిల్లా కార్యదర్శి



**ఎస్.కె సాబీర్ పాషా**

**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11,ప్రజా జ్యోతి**

పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీ లో సిపిఐ, ప్రజాసంఘాలో 167 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేరికల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐలో చేరిన వారికి పార్టీ కండవ లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ తోనే సాధ్యంనీ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చూపిస్తున్నారని, మరింత అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేక గ్రాంట్లు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని తలిపారు. గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ,జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, ఎస్ ఏ రెహమాన్, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, నాగమణి, కరీం, ఆలకుంట శోభన్, సిలువేరు చంద్రకళ, అశుబత్తుల రాణి, కమ్మ చెచ్చు రాంబాబు, ఎస్.కె రహీం, మద్దినేని పద్మ, మేల శ్రీను, నారా పోగు నాగరాజు, జెడ్ పెట్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సేవలు అమోఘం

- కోరం సీతారాములు





**గుండాల జనవరి 11 ప్రజా జ్యోతి** ప్రజల మన్ననలు పొందిన సిఐ రవీందర్ సేవలు అమోఘమని గుండాల సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఏర్పాటుచేసిన సన్మాన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు సిఐ రెండున్నర సంవత్సరాలు పైగా పనిచేసిన కాలంలో ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సేవలు అందించాడని అన్నారు ఏజెన్సీ ప్రాంతమైన గుండాలలో వాహనదారులకు లైసెన్సులు ఇప్పించడంలో సిఐ కృషి అభినందనీయమని అన్నారు గుండాల ప్రముఖ వ్యాపారి మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐ రవీందర్ పనిచేసిన పదవి కాలంలో ఎవరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకునేవాడని ఆయన సేవలను ఎవరు మర్చి పోరని ఆయన అన్నారు గుండాల గ్రామస్తులు కోడూరి శ్యామ్ తౌడు శెట్టి నాగరాజు గద్దం లాలయ్య గద్దం వీరన్నలు ఆర్.ఎం.పి సతీష్ మాట్లాడుతూ 2024 లో వచ్చిన వార్తలలో గుండాల సీఐ చేసిన సేవలు ప్రజలు మర్చిపోరని ఆస్తి నష్టం జరిగిన ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేశారని అందులో గుండాల సీఐ రవీందర్ సేవలు మరువలేమన్నారు ఈ కార్యక్రమంలో తిరుకుల్లూరి వెంకటేశ్వర్లు యాసారపు తిరుపతి స్థానికులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి క్యాంపు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ప్రకాశం స్టేడియంలోసాయంత్రం 3:00 గంటల నుండి
- విజేతలకు బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం

**కొత్తగూడెం, జనవరి11(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో రేపు సాయంత్రం 3:00గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు. 1వ బహుమతి రూ,, 30,000/–, 2వ బహుమతి 25,000/–, 3వ బహుమతి, 20,000/–, 4వ బహుమతి 15,000/–, 5వ బహుమతి 10,000/– కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) రూ, 5,000/– ఇవ్వనున్నామన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జి లదే నని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.ఈ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ క్రాంతి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**ములకలపల్లి, జనవరి 11, ప్రజాజ్యోతి:** శ్రీ క్రాంతి హాస్పిటల్స్, పాల్వంచ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, శ్రీ క్రాంతి హాస్పిటల్స్ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వైద్య వృత్తిని వ్యాపార దృష్టితో కాకుండా సేవాభావంతో నిర్వహిస్తున్న క్రాంతి హాస్పిటల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ చైతన్య వైద్య సేవలు అందించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి హాస్పిటల్స్ డాక్టర్ రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గాదేగోని జగదీష్, మరీదు నాగు, కూరం రామకృష్ణ, పెనుబల్లి వెంకటేష్, మీడియం నారాయణ, సోయం బోడప్ప, రామాచారి, కోమల్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి తుమ్మలను కలిసిన మాదారం సర్పంచ్



**ములకలపల్లి, జనవరి,11, ప్రజాజ్యోతి:** మాదారం గ్రామపంచాయితీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన గంప సుజాత అఖిలపక్ష నాయకులతో కలిసి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును, ఆయన స్వగ్రామమైన గండుగులపల్లి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి, గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి గారితో చర్చించి, ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు.దీనికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అఖిల పక్షం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాజీ సర్పంచ్ వాడే నాగరాజు, ఊకంటి రవికుమార్, ఉపసర్పంచ్ నరసింహారావు, ఈర్ల కిరణ్, వేముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కుడారై కార్యక్రమం



**చర్ల, జనవరి 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం ధనుర్మాస మాసంలో భాగంగా 27వ రోజున కుడారై కార్యక్రమాన్ని మండలంలోని బస్టాండ్ సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, పాత చర్ల అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో, త్రికూట ఆలయంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు.ధనుర్మాసంలో ఇరవైఏడవ రోజు గోదాదేవి రంగనాధుడిని తన భర్తగా పొందడానికి ఈ మాసంలో వ్రతమాచరిస్తూ పాశురాలను రచించింది. ఈ పాశురాలను తిరుప్పావై అని అంటారు. ఈ పాశురాల్లో 20వ పాశురం నుంచి 29వ పాశురం వరకూ గోదాదేవి శ్రీకృష్ణ భగవానుడిని వర్ణిస్తుంది. ఈ సందర్భగా కుడారై రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 108 కళశాలతో ప్రసాదాన్ని సమర్పిస్తారు . బస్టాండ్ సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గుంజి పురుషోత్తం, వెంకటరమణ, సత్తిబాబు ఆధ్వర్యంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించగా గోదాదేవి పాశురాలను ఆర్ఎంపీ వైద్యురాలు కే. సుధారాణి చదవి వినిపించారు . పూజారి కార్తికేయ స్వామివారి పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ గోదా రంగనాథ స్వామి వారి యొక్క కరుణాకటాక్షాలు పొందారు.